


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

శనివారం,1 నవంబర్ 2025

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

8 పేజీలు


## తుపానుతో నష్టపోయిన
# ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలి

- కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలు పకడ్బందీగా రూపొందించండి
- తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక
- ఏలేరు కాలువ గట్టు పటిష్టతకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు
- కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ స్వాంతన కలిగించి,న్యాయంచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. పంట నష్టం, ఆస్తినష్టం అంచనాలుపకడ్బందీగా రూపొందిం చాలని, ప్రభుత్వం నుంచి ప్రకటించిన సాయం నష్టపోయిన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలన్నారు. పిఠాపురం నియోజకవర్గ పరిధిలోని తీర ప్రాంత గ్రామాల్లో పారిశుధ్యం, తాగు నీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని, సముద్రానికి ఆనుకుని ఉన్న మత్స్యకార గ్రామాల్లో పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని ఆదేశించారు. శుక్రవారం కాకినాడ జిల్లా కలెక్టర్,ఎస్పీ,డీఆర్ఓ,ఆర్డీవోలు, పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, వ్యవసాయ,విద్యుత్ శాఖలతోపాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తుపాను అనంతరం పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. కాకినాడ జిల్లా పరిధిలో మొంథా తుపాను ప్రభావంతో జరిగిన నష్టం వివరాలపై ఆరా తీశారు. పిఠాపురం నియోజకవర్గంలోప్రస్తుత పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు.తుపానుఅనంతరం తీసు కుంటున్న ఉపశమన చర్యలు, ఆస్తి, పంటనష్టం అంచనాలపై దిశా నిర్దేశం చేశారు. జిల్లా పరిధిలో మొత్తం 21 మండలాలు, ఏడు మున్సిపాలిటీలు ప్రభావితం అయినట్టు కలెక్టర్ శ్రీషాన్ మోహన్ వివరించారు.మొత్తం61ఇళ్లు దెబ్బతినగా, 41,932 కుటుంబాలపై మొంథాప్రభావంచూపినట్టు తెలిపారు. అందులో 27,624 మత్స్యకార,313చేనేత కుటుంబా లు ఉన్నట్టు చెప్పారు. 21,711హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లిందని, 668 ఎకరాల్లో అరటి, బొప్పాయి తదితర ఉద్యానపంటలు

- తరువాయి 2లో..

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు
# పంపిణీకి సర్వం సిద్ధం

- జిల్లాలో 2.72 లక్షల మందికి రూ.118.01 కోట్ల పింఛన్ సొమ్ము పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు
- తొలిరోజు పింఛన్ల పంపిణీకి అధికారులు కృషి చేయాలి - కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** నవంబర్ 1న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. శుక్రవారం మండల స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సామాజిక భద్రత కింద జిల్లాలో ఎన్టీఆర్ భరోసా నవంబర్ నెలలో అవ్వ తాతలకు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇతర పింఛనుదారులకు నవంబర్ 1న సొమ్ము ఇచ్చేందుకు సర్వం సిద్ధం చేశామన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో నవంబర్ నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద 2,71,628 మందికి రూ. 118.01 కోట్లు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎన్టీఆర్ భరోసా గత నెల మాదిరిగానే నవంబర్ ఒకటవ తేదీన శనివారం ఉదయం 7 గంటల నుంచే సచివాలయం సిబ్బందిపింఛన్ దారులకు తమ ఇంటి వద్దనే సొమ్ము అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇందుకు కిందిస్థాయి సిబ్బందికిస్పష్టమైనసూచనలు తెలియ జేసామన్నారు. జిల్లాలో మండలాల వారీగా ఎంత మంది పెన్షన్‌దారులు ఉన్నారు,ఎంతసొమ్ము పంపిణీ చేయడం జరుగుతుందో వివరాలు తెలిపారు. గండేపల్లి మండలం 8374 పెన్షన్‌లకు గాను రూ. 3.68కోట్లు,గొల్లప్రోలుమండలం7636 పెన్షన్‌ల కు గాను రూ. 3.34 కోట్లు,గొల్లప్రోలు అర్బన్ 2852 పెన్షన్‌లకు గాను రూ. 1.22 కోట్లు, జగ్గంపేట మండలం 11,969 పెన్షన్‌లకు గాను రూ. 5.30 కోట్లు, కాజులూరు మండలం 9887 పెన్షన్‌లకు గాను రూ. 4.26 కోట్లు, కాకినాడ రూరల్ 18219 పెన్షన్లకు గాను రూ. 7.86 కోట్లు, కాకినాడ అర్బన్ 29352 పెన్షన్లకు గాను రూ. 12.81 కోట్లు, కరప మండలం 11278 పెన్షన్లకు గాను రూ. 4.89 కోట్లు, కిర్లంపూడి మండలం 11067 పెన్షన్లకు గాను రూ. 4.91 కోట్లు,

- తరువాయి 2లో..

## బాధితులను అన్ని విధాలా
# ఆదుకుంటాం

- రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ శిరీష దేవి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాను వలన నష్ట పోయిన రైతులను ఆదుకుంటామని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి భరోసా ఇచ్చారు. దేవీపట్నం మండలంలో ఇటీవల మొంథా తుఫాను వలన నష్ట పోయిన బాధితులతో తెదేపా మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీషా దేవి బాధితులు జరిగిన నష్టాలు తెలుసుకొన్నారు. పెద్ద భీంపల్లిలో మినుము పంట వేసి నష్ట పోయిన ప్రగడ దిగేశ్వరరావు, గేదెల సుబ్బారావు పంట పొలాల్లోకి వెళ్లి స్వయంగా పరిస్థితిని చూసి ఓదార్చారు. అలాగే ఇందుకూరుపేటలో కొత్తపల్లి వీర భద్రం,

- తరువాయి 2లో..



# లైంగిక వేధింపులకు గురి చేసిన వారిని కఠినంగా శిక్షిస్తాం..

- ఎమ్మెల్యే దాట్లసుబ్బరాజు
- భాదిత కుటుంబాన్ని పరామర్శిచిన జనసేన, వైసీపీ నాయకులు

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** ఐ.పోలవరం మండలం బాణాపురంలో మైనరు బాలికపై అత్యాచార ఘటనపై స్దానిక శాసనసభ్యుడు దాట్ల సుబ్బరాజు స్పందించారు.ఇదిఅత్యంత విషాద కరమైన సంఘటన, చిన్న పిల్లలను లైంగిక వేధింపులకు గురిచేసిన వారిని అత్యంత కఠినం గా శిక్షించాలని అన్నారు. బాలిక తల్లి, బంధువు లను పరామర్శించినదాట్ల నిందితుడిని కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని

- తరువాయి 2లో..

## మొంథా సైక్లోన్ బాధితులకు
# కూటమి ప్రభుత్వం అండ

మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** ముందస్తు ప్రణాళికతో మొంథా తుఫాన్ ధాటికి ప్రాణ, ఆస్తి నష్టం కట్టడిచేయడంలో, తుఫాన్ తీవ్రతను తగ్గించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,మంత్రి నారాలోకేష్, సహచర మంత్రులు వ్యవహరించిన తీరు స్ఫూర్తిదాయకం అని మంత్రి దుర్గేష్ అన్నారు. శుక్రవారం నిడదవోలు మండలంలోని పెండ్యాల గ్రామంలో మొంథా తుఫాన్ బారిన పడిన 44 మంది బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున మంత్రి కందుల దుర్గేష్ నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ తీరం దాటిన సమయంలో

- తరువాయి 2లో..

# తుపానుతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలి

దెబ్బతిన్నాయని వివరిం చారు. మొత్తం 33,596 మంది రైతులు తుపాను కారణంగా నష్టపోయినట్టు తెలిపారు.విద్యుత్ పరికరాలు, రోడ్లు కూడా పెద్ద ఎత్తున దెబ్బతిన్నట్టు వివరించారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గంలోనే వరి, ఉద్యాన పంటలు కలిపి 2,500 మంది రైతులు వరకు పంటలు నష్టపోయినట్టు చెప్పారు. అంతటా ఉపశమన చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు.పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. “పంటచేతికివచ్చే సమయానికి తుపాను కారణంగా రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి రాకుండా పోయిందని, తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకీ ప్రభుత్వం నుంచి పరిహారం అందాలని, కష్టంలో ప్రభుత్వం మాకు తోడుందని రైతు సంతృప్తి చెందేలా యంత్రాంగం చర్యలు ఉండాలన్నారు. ముఖ్యంగా పంట నష్టం అంచనాలు రూపొందించే సమయంలో రైతుల పక్షాన నిలచి పక్కాగా నివేదికలు రూపొందించాలని, ఆస్తి నష్టం వివరాలు కూడా రూపొందించాలని, దెబ్బ తిన్న ఇళ్లకు తక్షణం పరిహారం చెల్లించే ఏర్పాటు చేయాలని, తుపాను అనంతరం గ్రామాల్లో పల్లపు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, గ్రామాల వారీగా పారిశుధ్య కార్యక్రమాలు ఎంత వరకు వచ్చాయో ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని సూచించారు. ఎంత మేర రోడ్లు దెబ్బతిన్నాయో గుర్తించి, పాక్షికంగా దెబ్బ తిన్న చోట వెంటనే మరమ్మతులు చేపట్టాలని,తీర ప్రాంతం మొత్తం తాత్కాలిక రాళ్ల గోడ నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. ఉప్పాడ తీర ప్రాంతంలోని సుబ్బంపేట వద్ద సముద్ర కోత నుంచి రక్షణకు రాళ్లతో తాత్కాలిక రక్షణ గోడ ఏర్పాటు చేశామని, ఇది సముద్రపు కోతను నిలువరించగలిగిందని, మిగిలిన తీర ప్రాంత గ్రామాలకు కూడా ఈ రాళ్ల గోడ నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామని, శాశ్వత రక్షణ గోడ నిర్మాణం పూర్తయ్యే వరకు ఇది తీర ప్రాంత గ్రామాలకు రక్షణ కల్పిస్తుందని, తీర ప్రాంత గ్రామాల రక్షణకి ప్రత్యేక ప్రణాళిక చేపట్టాలన్నారు.

–పిఠాపురం నియోజక వర్గంలో పరిస్థితులపై సమీక్ష...

పిఠాపురం నియోజకవర్గంలో పరిస్థితులపై పవన్ కళ్యాణ్ సమీక్షించారు. కోతకు గురవుతున్న ఉప్పాడ, మూలపేట, కోనపాపపేట, అమీనాబాద్, సుబ్బంపేటల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయని అధికారుల ద్వారా తెలుసున్నారు. ‘మొంథా తుపాను పిఠాపురం నియోజక వర్గం మొత్తం ప్రభావం చూపింది.. తుపాను అనంతరం కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు నీట మునిగినట్టు సమాచారం వచ్చిందన్నారు. పిఠాపురం పట్టణం పరిధిలోని కరివేపాకు పేట ప్రాంతం వద్ద పల్లపు ప్రాంతాల్లో వర్షం నీరు ఇంకా నిలిచి ఉన్నట్టు తెలిసిందని, ఆ నీటిని తక్షణం బయటికి పంపే ప్రయత్నం చేయాలని, దోమలు పెరిగి, వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యపు చర్యలు చేపట్టాలి అంటు వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉన్న చోట వైద్య శాఖను అప్రమత్తం చేయాలన్నారు. ఏలేరు కాలువ గొర్రెకండె గట్టు వద్ద కొంత బలహీనంగా ఉన్నట్టు తెలిసిందని, ముంపు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన కాలువ గట్లు పటిష్టపరచాలని, తుపాను కారణంగా మల్లవరం ప్రాంతంలో పత్తి పంటకు నష్టం వాటిల్లిందని, పత్తి పంట నష్టంపై తక్షణం అంచనాలు రూపొందించి వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు.

# మొంథా సైక్లోన్ బాధితులకు కూటమి ప్రభుత్వం అండ

మొదటిపేజి తరువాయి

ఎర్రకాలువ పరిసర ప్రాంతాలతో పాటు అన్ని గ్రామాల్లో జాగ్రత్తగా ఉండాలని విస్తృత ప్రచారం చేయడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.. మొత్తంగా నిడదవోలు నియోజకవర్గంలో 23 గ్రామాల్లోని 312 కుటుంబాలను తద్వారా 640 మంది కుటుంబ సభ్యులను పునరావాస కేంద్రానికి తరలించడం జరిగిందన్నారు. ఇళ్లకు, వారి పనులకు దూరమై పునరావాస శిబిరాల్లో నాలుగైదు రోజులు ఉన్న బాధిత ప్రజల ఆదాయ మార్గాలకు ఇబ్బంది కలిగిందని గ్రహించి వారిని ఆదుకునేందుకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, లీటర్ ఆయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీఆలుగడ్డ,కేజీపంచదార అందించామనివెల్లడించారు. మత్స్యకారులు, చేనేత కార్మికులకు అదనంగా 50 కిలోల బియ్యం అందించామన్నారు. తొలి నుండి పెండ్యాల గ్రామంపై ప్రత్యేక దృష్టిసారించామని మంత్రి దుర్గేష్ అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో చర్చించి పంచాయతీ రాజ్ శాఖ, ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గ్రామంలో రూ.కోటితో రోడ్ల నిర్మాణాల పనులు చేపట్టామన్నారు. ఎస్సీ వర్గానికి అవసరమైన మంచి నీటిసదుపాయం కల్పించామన్నారు. క్రమ పద్ధతిలో నియోజకవర్గాన్ని, పెండ్యాల గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. కొత్త పెన్షన్లు అందించేందుకుచర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇళ్ల నిర్మాణాలపై దృష్టిసారించా మన్నారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందుతున్న లబ్ధిని వివరించారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి నేతృత్వంలో మొంథా తుఫాన్ కట్టడికి అధికార యంత్రాంగం అద్భుత పనితీరు కనబర్చిందని మంత్రి దుర్గేష్ అభినందించారు. తుఫాన్ ప్రభావం ధాటికి గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యగా కూటమి నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేసిన విధానాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రాబోయే రోజుల్లో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని భరోసానిచ్చారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా తాము బాసటగా నిలుస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు చేస్తున్న కృషికి అందరం సహకరిద్దామని మంత్రి దుర్గేష్ ప్రజానీకానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, ఎమ్మార్వో కృష్ణనాయక్, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఐక్యతతో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**తుఫాను సహాయక చర్యల్లో కూటమి నాయకుల పాత్ర బేష్**

**నియోజకవర్గస్థాయి సమావేశంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం**



**రామచంద్రపురం, అక్టోబర్ 31:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ఐక్యతతో సిద్ధం కావాలని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు. రామచంద్రపురం ఉమ్మడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రామచంద్రపురం నియోజవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొంథా తుఫాన్ సహాయక చర్యల్లో మంత్రి సుభాష్ ఆదేశాలు మేరకు పార్టీ శ్రేణులు అంతా సహాయక చర్యలో పాల్గొని సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఇదే ఐక్యతతో.. నూతన ఉత్సాహంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కష్టపడి పని చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోట్లాది రూపాయలు వెచ్చించి చేసిన అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను త్రిప్పి కొట్టాలని అన్నారు. కార్య సాధకుడు, అపార అనుభవం ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మొంథా తుఫాను వల్ల ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా కాపాడుకున్నామని అన్నారు. మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాటా ్లడుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమం గ్రామస్థాయిలో ప్రజలందరికీ తెలిసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే హామీలన్నీ నెరవేర్చి ప్రజల మన్ననలు పొందామని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం, రామచంద్రపురం రూరల్, కాజులూరు, కె గంగవరం మండలాల టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ, కొత్తపల్లి శ్రీను బాబు, చావ్వాకుల నారాయణ మూర్తి, మేడిశెట్టి రవి కుమార్, స్వచ్ఛభారత్ డైరెక్టర్ సలాది రమేష్, డిసీలు కృష్ణ చైతన్య, విజయ గోపాలరాజు, నిడదవోలు సుబ్రహ్మణ్యం, పేపకాయల బాబ్జి, పార్టీ నాయకులు, క్లస్టర్, బూత్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీకి సర్వం సిద్ధం

మొదటిపేజి తరువాయి

కోటనందూరు 7681 పెన్షన్లకు గాను రూ.3.34 కోట్లు, కొత్తపల్లి 12,437 పెన్షన్లకు గాను రూ.5.23 కోట్లు,పెదపూడిమండలం 10,371పెన్షన్లకు గానురూ.4.43కోట్లు, పెద్దాపురం 11556 పెన్షన్లకుగాను రూ.4.95 కోట్లు, పెద్దాపురం అర్బన్ 6031 పెన్షన్లకు గాను రూ.2.62 కోట్లు, పిఠాపురం 10982 పెన్షన్లకుగాను రూ.4.67 కోట్లు, పిఠాపురం అర్బన్ 5607 పెన్షన్ల గాను రూ.2.42 కోట్లు, ప్రత్తిపాడు 11473 పెన్షన్లకుగాను రూ.5.03 కోట్లు, రౌతులపూడి 7912 పెన్షన్లకుగాను రూ.3.44 కోట్లు, సామర్లకోట మండలం 11567 పెన్షన్లుగాను రూ.4.94 కోట్లు, సామర్లకోట అర్బన్ 6246 పెన్షన్లకుగాను రూ.2.73 కోట్లు, శంఖవరం 7524 పెన్షన్లకుగాను రూ.3.25 కోట్లు, తాళ్ళరేవు 11417 పెన్షన్లకు గాను రూ.4.93 కోట్లు, తొండంగి మండలం 12364 పెన్షన్లకు గాను రూ.5.42 కోట్లు, తుని మండలం 12217 పెన్షన్లకు గాను రూ.5.34 కోట్లు, తుని అర్బన్ 5297 పెన్షన్లకు గాను రూ.2.34 కోట్లు, ఏలేశ్వరం మండలం 6631 పెన్షన్లు గాను రూ.2.94 కోట్లు, ఏలేశ్వరం అర్బన్ 3681 పెన్షన్లకుగాను రూ.1.61 కోట్లు.జిల్లా మొత్తం మీద 2,71, 628 పెన్షన్లకు గాను 118.01 కోట్లు రూపాయలు నవంబర్ 1వ తేదీన పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి వివరించారు. పెన్షన్ పంపిణీకి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేసేలా అధికారులు.. కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని పింఛన్లపంపిణీ విజయవంతంగా పూర్తిచేయాలని తెలిపారు.

## బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం

మొదటిపేజి తరువాయి

కొత్తపల్లి చిత్తబ్బాయి, పోతుల గంగాజలం పంటలను పరిశీలించి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నష్ట పోయిన వారికి ఎలాంటి తారతమ్యం పరిహారం అందేలా చేస్తానని హామీ ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు వలన ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని, వైద్య సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యకరంగా ఉండాలని సూచించారు. అలాగే పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టి తీసుకురాగా ఆయా సమస్యలు పరిస్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబు రావు, ఎఎంసి డైరెక్టర్ జొన్నల రాంబాబు, మండల తెలుగు యువత నాయకులు జొన్నల శ్రీనివాస్ కుమార్, దాకారపు సత్యనారాయణ, మహిళా నాయకులు కె.పోచమ్మ, మండలప్రధాన కార్యదర్శి కీర్తిగంగరాజు,మాజీ మండల అధ్యక్షులు మధుసూదన రావు, మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్, రైతు విభాగం అధ్యక్షుడు సారపు రాంబాబు, బీసీ విభాగం అధ్యక్షుడు ముచ్చు త్రిమూర్తులు, అడబాల వీరభద్రం, ఈత శివాజీ, చంద్రశేఖర్ (పండు), సిద్ధ వాసు, పాలపాటి నాగేశ్వరావు, కొమరం రామకృష్ణ, కాంచెట్టి శ్రీను, జనసేన పార్టీ మండల అధ్యక్షులు శారపు రాయుడు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కారం తమ్మన్న దొర,తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓ ఎస్. సాల్మన్ రాజు, వ్యవసాయ అధికారి వెంకటేశ్వరావు, వివిధశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులకు గురి చేసిన వారిని కఠినంగా శిక్షిస్తాం..

మొదటిపేజి తరువాయి

హామీ ఇచ్చారు.అలాగే జనసేన నాయకుడు బండారు శ్రీనివాసరావు బాధితులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాయపురెడ్డి సత్య వెంకట కృష్ణ(బాబి)కి జనసేన పార్టీకి ఏవిధమైన సంబంధం లేదని, గతంలో అతను వైసిపి కార్యకర్తగా ఉండేవా డంటూ,గత ఎన్నికలలో వైసిపి తరపున ప్రచారంకూడా చేసినట్లుగా తెలిపారు. అయినా ఇటువంటి మానవ మృగాలకు పార్టీ అంటూ ఏమీ ఉండదని, చిన్న పిల్లలు, మహిళలపై అత్యాచారం, లైంగిక వేధింపులను ఏ పార్టీ కూడా సమర్దించదని, తమ నాయకుడు పవన్ కళ్యాణ్ అసలు క్షమించరని అన్నారు. లైంగిక వేధింపులకు గురైన చిన్నారి కుటుంబాన్ని వైసిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్, పితాని బాలకృష్ణ, కాశి బాలా మునికుమారి తదితరులు పరామర్శి ంచారు. తునిలో జరిగిన సంఘటనలో నిందితుడు తాను తెలుగు దేశం పార్టీ నాయకుడిని, వార్డు కౌన్సిలర్‌ను అంటూ తప్పుచేసి మరీ బెదిరింపులకు దిగాడని, అలాగే ఇప్పుడు జనసేన పార్టీకి చెందిన బాబీ వ్యవహారం బయటకు వచ్చిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో మహిళలు నిర్భయంగా ఉండేవారని, అయినా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎంతోమంది మహిళలు మిస్సింగ్ అయ్యారని తప్పుడు ప్రచారం చేసిన ఆయన ఇప్పుడు ఏవిధమైన చర్యలు తీసుకుంటారని ఎద్దేవా చేసారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ వైసిపి అండగా ఉంటుందని, నిందితుడు బాబీని కఠినంగా శిక్షించాలని పొన్నాడ అన్నారు.

# మొంథా తుఫాన్ సహాయక చర్యలపై డిప్యూటీ సిఎం వీడియో కాన్ఫరెన్స్

– జిల్లాల సహాయ కార్యక్రమాలపై వివరించిన కలెక్టర్ షణ్మోహన్



కాకినాడ, మేజర్ న్యూస్ : మొంథా తుఫాను రక్షణ, సహాయ చర్యల్లో భాగంగా కాకినాడ జిల్లాలోని తీర, లోతట్టు ప్రాంతాల్లో నివశిస్తున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని వసతులు కల్పించామని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ అమరావతి నుండి కాకినాడ జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో మొంథా తుఫాన్ అనంతర చేపట్టిన సహాయ కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ సహాయం పునరావాస కార్యక్రమా చేపట్టడంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మొంథా తుఫాన్ ప్రభావం ఉన్న కుటుంబాలకు బాధితులకు నిత్యవసర వస్తువులు, నగదు పంపిణీపై జిల్లా అధికారులకు ఉపముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి కాకినాడ జిల్లాలో తుఫానులో చేపట్టిన కార్యక్రమాలు, తుఫాను అనంతరం చేపట్టిన సహాయక కార్యక్రమాలు గురించి ఉపముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో మొంథా తుఫాను ప్రభావానికి జిల్లాలో 21 మండలాల్లోని 68 గ్రామాలు, 7 పట్టన ఆవాసాల్లో మొత్తం 434 పునరావాస కేంద్రాలు ఏర్పాటుకు సిద్ధం చేసి 97 కేంద్రాలను తెరిచామని, 48,025 మంది ప్రజలు ప్రభావితం అయ్యారని, తుఫాను తాకిడికి గురికాగల ప్రాంతాలు, పూరి గుడిసెలు, బలహీన గృహాలలో నివశిస్తున్న తుఫాను ప్రభావిత ప్రజలను సురక్షిత ప్రదేశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించి ఆహారం, త్రాగునీరు, ఇతర కనీస వసతులు కల్పించామని తెలిపారు. జిల్లాలో 50 మంది సభ్యులతో కూడిన రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, 50 మంది సభ్యులతో ఒక ఎస్డీఆర్ఎఫ్ బృందం రక్షణ, సహాయక సేవలలో పాల్గొన్నారని వివరించారు.

జిల్లాలో మొంథా తుఫాన్ వల్ల సంభవించిన నష్టం ప్రాథమిక అంచనాలను కలెక్టర్ వివరించారు. జిల్లాలో 42,000 మందికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. నిత్యవసర వస్తువులు పంపిణీ కార్యక్రమం నిన్నటి నుండే ప్రారంభించడం జరిగిందని ఆయన వివరించారు. తుఫాను వల్ల 61 ఇళ్లు డ్యామేజ్ అయ్యాయని, వ్యవసాయ శాఖకు సంబంధించి 33,596 మంది రైతులకు సంబంధించి 21 వేల హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని, హార్టికల్చర్‌కు సంబంధించి 1201 మంది రైతులకు సంబంధించి 668 హెక్టార్లు పంటకు నష్టం వాటిల్లిందని ఆయన వివరించారు. జిల్లాలో ఐదు పశువులు మరణించాయని , ఆరు బోట్లు డ్యామేజ్ అయ్యాయని, తుఫాను వల్ల జిల్లాలో 13 కిలోమీటర్ల ఆర్ & బి రోడ్లు డ్యామేజ్ అయ్యాయని వీటి అంచనా విలువ సుమారు 6 కోట్లు రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 14 కిలోమీటర్ల రోడ్లు దెబ్బతిన్నదని, దీనికి సుమారు 14 లక్షల రూపాయలు ప్రాథమిక అంచనా వేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖకు సంబంధించి జరిగిన నష్టం సుమారు 13 కోట్ల రూపాయల వరకు ఉంటుందని ఆయన వివరించారు.

జిల్లాలో కరెంట్ స్తంభాలు విరిగిపోవడం, పడిపోవడం, ఫీడర్లపై ప్రభావం చూపడం, సబ్ స్టేషన్‌లపై ప్రభావం చూపడం, పోల్స్ డ్యామేజ్ , 11 కెవి కండక్టర్లు డామేజ్ తదితర వాటికి విద్యుత్ శాఖకు సంబంధించి ఒక కోటి 67 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని కాకినాడ కలెక్టర్ కలెక్టర్ షణ్మోహన్ సగిలి రాష్ట్ర ఉపముఖ్యమంత్రికి వివరించారు. రెండు రోజుల్లో పూర్తి నష్టం అంచనాలు పూర్తవుతాయని జిల్లా కలెక్టర్ ఉపముఖ్యమంత్రికి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఏకలవ్య' స్కూలులో ఉద్భవ్ కల్చరల్, లిటరరీ పెస్ట్, కళా ఉత్సవ్





– నవంబర్ 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు నిర్వహణ
– ఐటీడీఏ పివో స్మరణ్ రాజ్ ఏర్పాట్లు పరిశీలన

రంపచోడవరం, మేజర్ న్యూస్ : మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో నవంబర్ 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు మూడు రోజులపాటు నిర్వహించే ఉత్సవాలకు పక్కా ఏర్పాట్లు చేయాలని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో ఉద్భవ్ కల్చరల్ అండ్ లిటరరీ పెస్ట్, కళా ఉత్సవ్ 2025 ఏర్పాట్లను ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ నవంబర్ 3వ తేదీ నుండి 5 వ తేదీ వరకు మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణలో ఉద్భవ్, కల్చరల్ అండ్ లిటరరీ పెస్ట్ కళా ఉత్సవం 2025 కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరవుతారని ఆయన తెలిపారు. విద్యార్థులతో కల్చరల్ ఎక్టివిటీస్, గిరిజన గ్రూప్ డాన్స్ లు, గ్రూప్ సాంగ్స్, గిరిజన తెగల వాయిద్యాలు విద్యార్థులు ప్రదర్శిస్తారని ఆయన తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని స్కూల్ నిర్వాహకులను అధికారులను ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ ఆదేశించారు. అదే విధంగా ఈవెంట్స్ కు సంబంధించిన ఏర్పాట్లను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించి సూచనలు సలహాలు సంబంధిత అధికారులకు ఇవ్వడం జరిగింది. నిర్వహణ ఏర్పాట్లపై ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ వెంట ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్, అడిషనల్ డియం అండ్ హెచ్ఓ పి.సరిత, ఎంపీడీవోలు ఎం.బాపన్న దొర, కుమార్, మండల విద్యాశాఖ అధికారి ముత్యాలరావు, తహసిల్దార్ బాలాజీ, ఆర్ఐ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలనాధికారులకు ఎంపీడీవోలుగా పదోన్నతి

– ఉత్తర్వులు అందజేసిన జెడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు



కాకినాడ,మేజర్‌న్యూస్ : జిల్లా ప్రజా పరిషత్, కాకినాడ కార్యాలయంలో శుక్రవారం జెడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు పరిపాల అధికారులుగా పని చేస్తున్న ఇద్దరికి ఎంపీడీవోలుగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు అందజేశారు. అదేవిధంగా ఇద్దరు ఎంపీడీవోలకు మండలాలు కేటాయించారు. పరిపాలనాధికారిగా పనిచేస్తున్న జె.ఎల్.ఎన్ దీక్షితులు ఎంపిడివోగా పదోన్నతిపై ముమ్మిడివరం మండల పరిషత్ కార్యాలయమునందు, పరిపాలనాధికారిగా పనిచేస్తున్న జె.శ్రీనివాస్ ను పదోన్నతిపై కరప మండల పరిషత్ కార్యాలయమునందు ఎంపిడివోగా నియమిస్తు జెడ్పీ చైర్మన్ వేణుగోపాలరావు ఉత్తర్వులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్తు ఇన్చార్జి ముఖ్య కార్యనిర్వహణ అధికారి జి.ఎస్.రామ్ గోపాల్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో పోటెత్తిన వెంకన్న ఆలయం

– స్వామివారిని దర్శించిన డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి
– నిత్య అన్నదాన పథకానికి విరాళం





ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయానికి శుక్రవారం భక్తులు పోటెత్తారు. అష్టోత్తర పూజలు కళ్యాణం జరిపించుకునే భక్తులతో ఆలయ ప్రాంగణం అంతా భక్తుల గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించింది. స్వామివారిని డీసీఎమ్ఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి కుటుంబ సమేతంగా దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. చైర్మన్ ముదునూరి వెంకటరాజు స్వామివారి చిత్రపటం అందించారు.

నిత్య అన్నదాన పథకానికి టీ నరసాపురం మండలం మక్కినవారిగూడెంకు చెందిన పిన్నమనేని పృథ్వి కృష్ణ, విద్యామహిత దంపతులు రూ. 25,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషన నల్లం సూర్య చక్రధర్ రావు, సూపరెంటెంట్ రాంబాబు స్వామివారి చిత్రపటం అందించారు.

## CHANGE OF NAME

I, **DASARI CHITTI BABU** (New Name) S/o.CHANTABBAI. Previously Called **DASARI CHITTIBABU ALIAS GURRAJU** (Old Name) Resident of Door No: 6-64, Patha Sangam kottu, PAYAKARAOPETA-531126, Anakapalli District. Now Changed my son SSC Father Name **CHITTIBABU ALIAS GURRAJU** (Old Name). To **DASARI CHITTI BABU** (New Name). Hence Forth I will be called as **DASARI CHITTI BABU** (New Name) For all Purpose.

సూర్య www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# మొంథా తుఫాను ప్రభావితులకు ప్రభుత్వం అండగా ఉంది

- ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం సమయానుకూలంగా స్పందించింది
- ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు
- ఆర్డీవో రాణి సుస్మిత



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన రైతాంగానికి, ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందించడం జరుగుతుందని శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, ఆర్డీవో రాణి సుస్మిత లు పేర్కొన్నారు.

శుక్రవారం కొవ్వూరు మండలంలోని మద్దూరు గ్రామం జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో మొంథా తుఫాను బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రభుత్వం తుఫాను ముందస్తు హెచ్చరికల దశలోనే యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం వలన తుఫాను ప్రభావం ఉన్నప్పటికీ ఎటువంటి మానవ, పశు నష్టం జరగకుండా సమర్ధవంతంగా నివారించగలిగామని తెలిపారు.అధిక వర్షాలు, ఈదురు గాలుల కారణంగా కొంత పంట నష్టం సంభవించి నప్పటికీ, జిల్లా యంత్రాంగం వేగంగా స్పందించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిందని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు కూలిన ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా భారీ నష్టం నివారించడమే కాకుండా, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను యుద్ధప్రతిపాదికన చేపట్టారని చెప్పారు. మద్దూరు గ్రామానికి చెందిన 15 కుటుంబాలకు, కొవ్వూరు పట్టణానికి చెందిన 38 కుటుంబాలకు తుఫాను అనంతరం 48 గంటల్లోనే సహాయక చర్యలుగా నిత్యావసర సరుకులు ౹ 50 కేజీలు బియ్యం, ఒక కేజీ కందిపప్పు, ఒక కేజీ పామాయిల్, ఒక కేజీ పంచదార, ఒక కేజీ ఉల్లిపాయలు, ఒక కేజీ బంగాళాదుంపలు పంపిణీ చేయడం జరిగినట్లు ఆయన తెలిపారు. గతంలో ఇంత వేగంగా సహాయక చర్యలు చేపట్టిన ఉదాహరణలు లేవని పేర్కొంటూ, నష్టపోయిన రైతాంగానికి పంటనష్టం అంచనాలు వేయించి, అవసరమైన ఆర్థిక సహాయం అందించే దిశగా చర్యలు జరుగుతున్నాయని తెలిపారు. ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, తుఫాను ప్రభావం ప్రారంభమైన నిమిషాలకే తహసీల్దార్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, పోలీసులు కలసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారని వివరించారు. వాతావరణ హెచ్చరికలు అందిన వెంటనే పునరావాస కేంద్రాలను సిద్ధం చేసి, ప్రజలకు మౌలిక సదుపాయాలు, ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించామని తెలిపారు. ప్రతి బాధిత కుటుంబానికి అవసరమైన నిత్యావసరాలు అందేలా సమన్వయం చేసామని తెలిపారు.

ప్రజలు ఈ తుఫాను సమయంలో ప్రభుత్వం, అధికారులు తమ పట్ల చూపిన స్పందనపై సంతోషం వ్యక్తం చేశారు. సమాచారం అందిన వెంటనే అధికారులు గ్రామాలకు చేరుకోవడం, పునరావాస కేంద్రాలకు తరలించి ఆహారం, వసతి కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. పునరావాస కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు సక్రమంగా ఉండటం, అధికారులు దగ్గరుండి పర్యవేక్షించడం పట్ల ప్రజలు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నారాయుడు, తహసీల్దార్ ఎమ్ దుర్గా ప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆది కర్మ యోగి పథకాన్ని ప్రజలకు చెప్పాలి -బిజెపి



**కూనవరం, మేజర్ న్యూస్ :** ఆది కర్మయోగి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రవేశపెట్టారని ఈ పథకం చింతూరు డివిజన్లో ప్రతి గ్రామానికి ప్రచారం చేయాలని ఈరోజు పెదార్కుర్ గ్రామంలో బీజేపీ జిల్లా కార్యదర్శి బుర్ర కామేశ్వరి అధ్యక్షతన జరిగిన బిజెపి నాలుగు మండలాల సమావేశం తీర్మానించింది. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి. పాయం. వెంకయ్య జిల్లా కార్యదర్శి మోదుగ పెరమయ్యే లు మాట్లాడుతూ స్వదేశీ వస్తువులు ప్రజలు వాడాలని విదేశీ వస్తువులను బహిష్కరించాలని బిజెపి కేంద్రం ఉద్యమాన్ని గుర్తు చేశారు. విలీన మండలాల్లో కొన్ని పార్టీలు పోలవరం గిరిజనేతర నిర్వాసితుల ను వారి భూములను ఆక్రమించి తీవ్రంగా వేధించటం వలన వ్యవసాయ కూలీలు పని లేకుండా ఆటో కార్మికులు వర్తకులు రైతులు నష్టపోతున్నారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కూటమి పార్టీలు గెలుపు కోసం కృషి చేస్తున్నాయని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమమునకు బిజెపి కూనవరం మండల అధ్యక్షులు కరక పవన్ కుమార్. విఆర్ పురం మండలం. అధ్యక్షులు ముత్యాల రాంబాబు ..పార్టీ సీనియర్ నాయకులు డి.వి.ఎస్. రమణారెడ్డి. కారం.ధారయ్య .. తుర్రం .అశోక్.. ఉ ఇక.రత్తయ్య .సన్యాసి .మల్లయ్య కడుపు .వెంకటరమణ . సిమడబోయిన.వెంకన్న పూణెమ్. సురేష్ .పాయం వెంకన్న బాబు కొవ్వల రాజా.పూనికిపాటి .ఏసుబాబు పావని. .వి.శంకర్. పలువురు బిజెపి నాయకులు ఈ కార్యక్రమమునకు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ సమైక్యతా దినోత్సవం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం,కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.

స్వాతంత్ర సమరయోధునిగానే కాకుండా స్వాతంత్రానంతరం సంస్థానాలు విలీనం కావడానికి గట్టి ప్రయత్నం చేసి సఫలుడైన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్. అక్టోబర్ 31వ తేదీ ఉక్కుమనిషి 150వ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం ఆదిత్య డిగ్రీ కళాశాలలో జరిగింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి డాక్టర్ నాయుడు, ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పూలమాలలు వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ మాట్లాడుతూ జాతిని ఏకతాటిపై నిలిపి, ఐక్యతకు చిరునామాగా నిలచిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ లక్ష్య సాధనకు విద్యార్థులు ఉక్కు మనిషిని ఆదర్శంగా తీసుకొని ఉక్కు సంకల్పంతో లక్ష్యాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు " సంస్థానాల విలీకరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర" అనే అంశంపై వక్తృత్వ పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో విజేతలకు డాక్టర్ అడ్డాల చేతులమీదుగా ప్రశంసాపత్రం మరియు జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, డి అశ్విని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## - డిఎస్పి డి.శ్రీహరిరాజు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** డివిజన్ ప్రధాన కేంద్రమైన పెద్దాపురం పట్టణంలోని పోలీస్ అమర వీరుల వారోత్సవాలలో భాగంగా స్థానిక రోటరీ క్లబ్ నందు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని డిఎస్పి డి.శ్రీహరిరాజు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, కావున యువత రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలో నేషనల్ యూనిటి డే పురస్కరించుకుని ర్యాలీని డిఎస్పి శ్రీహరిరాజు ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ సెంటర్లో ప్రారంభించారు. ఈ ర్యాలీ మెయిన్‌రోడ్ మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐలు విజయశంకర్, కృష్ణభగవాన్, ఎస్సై వి.మౌనిక, పోలీస్ సిబ్బంది, ఆదిత్య యూనివర్శిటి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# నవోదయలో దేశ సమైఖ్యత దినోత్సవం




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పిఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో శుక్రవారం అక్టోబర్ 31 పురస్కరించుకుని ఏక్తా దివస్ (నేషనల్ యూనిటి డే) దినోత్సవం కార్యక్రమం విద్యాలయంలో నిర్వహించారు. నవోదయ ప్రిన్సిపల్ సీతాలక్ష్మి తెలుపుతూ యూనిటి డే భారతదేశ ప్రధాన హెూం మినిష్టర్‌గా పనిచేసిన సర్ధార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జరుపుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. దీనిలో భాగంగా విద్యార్థులలో దేశభక్తి మరియు వ్యక్తి భారతం, ఆత్మ నిర్భయ, ఐక్యమత్య భావాలను పెంపొందిస్తాయని విద్యాలయ సీనియర్ డివిజన్ ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎస్.సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారులు, విద్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్వోబీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- అధికారులకు మంత్రి కందుల దుర్గేష్ ఆదేశం
- నిడదవోలు పట్టణంలో జరుగుతున్న ఆర్వోబీ నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిడదవోలు పట్టణంలో రూ.184.74 కోట్లతో శరవేగంగా జరుగుతున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణ పనులను మంత్రి కందుల దుర్గేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్వోబీ నిర్మాణ మ్యాప్ ను సునిశితంగా చూశారు. పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడగగా 65 శాతం మేర పూర్తయ్యాయని తెలిపారు. ప్రస్తుతం డ్రైన్ వర్క్స్ జరుగుతున్నాయని, అనంతరం సర్వీస్ రోడ్ల నిర్మాణం చేపడతామని అధికారులు తెలుపగా పనుల్లో జాప్యం లేకుండా మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆర్వోబీ నిర్మాణాన్ని నాణ్యతతో నిర్మించి నిడదవోలు నియోజవర్గ ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం అందించాలన్నదే తమ ప్రధాన ఉద్దేశమన్నారు. మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో ఆర్వోబీ సకాలంలో అందుబాటులోకి వస్తుందని, కొన్నేళ్లుగా నిత్యం పడుతున్న కష్టాలకు తెరపడుతుందని, ప్రయాణం సుగమం అవుతుందని ప్రజలు, వాహనచోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భారీ సేవా కార్యక్రమాలతో 8న చేయూత వార్షికోత్సవము





**కాకినాడ, మేజర్ న్యూస్ :** చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలు నవంబర్ 8న కాకినాడ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎం.రవి కుమార్, కార్యదర్శి అలీమ్ సంయుక్తంగా తెలిపారు. వార్షికోత్సవ వేడుకలు ఆరోజు ఉదయం 9:30 గంటలకు ప్రారంభ మయ్యే సాయంత్రం వరకు జరుగుతుందన్నారు ఉదయం ప్రముఖుల సందేశాలతో పాటు సత్కార కార్యక్రమాలు మధ్యాహ్నం సన్మాన కార్యక్రమాలను నిర్వహించే విధంగా కార్యక్రమాలు రూపొందించా మన్నారు. వార్షికోత్సవ సందర్భంగా ప్రముఖులను ఆహ్వానిస్తున్నామని, అందులో భాగంగా రాష్ట్ర మంత్రులు సుభాష్ కందుల దుర్గేష్ శాసనసభ్యులు, వనమాడి కొండబాబు పంతం నానాజీ తో పాటు ఉమ్మడి జిల్లాలో ఉన్న శాసనసభ్యులను కూడా ఆహ్వానిస్తున్నామని డా. రవి కుమార్ తెలిపారు. ఏపీ ఎన్జీ జీవో రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి విద్యాసాగర్, పరుచూరి అశోక్ బాబుతో పాటు పలువురు రాష్ట్ర సంఘ సభ్యులను కూడా ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం వార్షికోత్సవ సందర్భంగా ఆచార్యదేవోభవ అనే బిరుదులతో ఉపాధ్యాయులను సత్కరించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఇందుకోసం ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సామాజిక బాధ్యతతో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయుల నుండి ఎంట్రీలను ఆహ్వానించామని డాక్టర్ రవి కుమార్ తెలిపారు. తమ సంస్థలో సభ్యులుగా ఉండాలన్న ప్రాతిపదికను కూడా ఈ ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు. చేయూత సంస్థకు సహకరిస్తున్న ప్రముఖులను కూడా ఈ సందర్భంగా గౌరవ అతిథుల చేతుల మీదుగా సత్కరించే కార్యక్రమాన్ని చేపట్టామని డాక్టర్ రవి కుమార్ తెలిపారు. గత ఏడు సంవత్సరాలుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సుమారు 14 కోట్ల రూపాయలు వ్యయంతో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించామని డాక్టర్ రవి కుమార్ వివరించారు. సుమారు మూడున్నర కోట్ల రూపాయల నగదు ను విద్యా వైద్య కార్యక్రమాలకు వెచ్చించగా 11 కోట్ల రూపాయలు వస్తు రూపంలో లబ్ధిదారులకు అందించడం జరిగిందని డాక్టర్ రవి కుమార్ తెలిపారు. దాతల సహకారంతో ఇంతటి కార్యక్రమాలను నిర్వహించామని వివరిస్తూ విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పించామన్నారు. సైకిళ్ళు పంపిణీ చేయడమే కాక రోగులకు ఆక్సిజన్ వంటి పరికరాలను కూడా తమ సభ్యులు ఏర్పాటు చేశారని డాక్టర్ రవి కుమార్ వివరించారు. మూడు అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని డాక్టర్ రవి కుమార్ అన్నారు. రోటరీ చేయూత భవన్‌లో నివాసముంటున్న విద్యార్థులకు గృహ వాతావరణన్ని కల్పించడమే కాక ప్రతి పండగ దాతల సహకారంతో నిర్వహిస్తూ ఆ చిన్నారులలో ఆనందాన్ని చూస్తున్నామన్నారు. వారందరికీ కొత్త బట్టలు అందించడమే కాక విజ్ఞాన కార్యక్రమాలను మరియు క్రీడా కార్యక్రమాలను కూడా స్వయంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. తమ సంస్థలో సభ్యులుగా ఉన్న ఉపాధ్యాయుల సహకారంతో ఉత్తమ విద్యా బోధనకు ప్రత్యేక దృష్టి పెట్టామని అందువల్లే ఉత్తమ ఫలితాలను సాధించగలిగామన్నారు. ఏడు సంవత్సరాల క్రితం సుమారు 15 మందితో ప్రారంభమైన చేయూత సంస్థలో నేడు 3 వేలమందికి పైగా సభ్యులు ఉన్నారని డాక్టర్ రవికుమార్ తెలిపారు.

# మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు.

అనంతరం పులిహోరా ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటికి ఒక పారిశ్రామికవేత్త లక్ష్యంగా ప్రణాళికలు




**- ఎమ్మెల్యే బండారు**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఇంటికి ఒక పరిశ్రమ పారిశ్రామికవేత్తను తయారు చేయడమేలక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఎమ్ఎస్ఎంఈల స్థాపనతోయువతకు ఉపాధిఅవకాశాలు పారిశ్రామిక వేత్తలుగా అభివృద్ధి చెందేందుకు అవకాశాలు లభిస్తయని అన్నారు. శుక్రవారం ఆత్రేయపురంలో ఎంఎస్ఎమ్ఈల శిక్షణ తరగతులు ఎమ్మెల్యే బండారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని సబ్సిడీ రుణాలు పొంది వారి ఆలోచనలకు అనుగుణంగా వ్యాపారాలు, పరిశ్రమలు నెలకొల్పి యువత పారిశ్రామికులుగా రాణించాలని ఎమ్మెల్యే అన్నారు. డిఆర్‌డిఏ వెలుగు కార్యాలయంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎమ్ఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకర్, డీఆర్డీఏ పీడీ సాయి జయచంద్ర, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎమ్ఈ జోనల్ మేనేజర్ శ్రీనివాస్, నాబార్డ్ బ్యాంకు మేనేజర్ స్వామి నాయుడు, ఎంపీడీవో వెంకట రమణ పాల్గొన్నారు. స్థానికంగా లభిస్తున్న ముడి సరుకులతో వ్యాపార యూనిట్లను నెలకొల్పడం వల్ల ఉపాధి లభిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంత యువతీ, యువకులు, రైతులు మహిళలు మెరుగైన ఉపాధి అవకాశాలు పొంది స్వయం శక్తితో రాణించినప్పుడే రాష్ట్రం పారిశ్రామికంగా పురోభివృద్ధి సాధిస్తుంది అని అన్నారు. ఆత్రేయపురం పూతరేకులు, మామిడి తాండ్ర యూనిట్ల వల్ల ఈ ప్రాంతానికి గుర్తింపు లభించిందని బండారు అన్నారు. మన చుట్టూ లభించే ముడి సరుకు, వనరులకు వీలైన పరిశ్రమలు స్థాపించడం ద్వారా ఉపాధి అవకాశాలు పొందవచ్చని, తమతోపాటు మరింతమందికి ఉపాధి కల్పించవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువకులు, మహిళలు, రైతులు గ్రామీణ హస్త కళాకారులను ప్రోత్సహిస్తూ మండలాల వారీగా అవగాహన సదస్సులు నిర్వహిస్తుందని, ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్. వెంకట్ రామన్, తాసిల్దార్ రాజేశ్వరరావు, ఏపిఎం గంగాధర్, కూటమి నాయకులు ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకట్ రాజు, కూసంపూడి రామకృష్ణంరాజు, కరటూరి నరసింహారావు, పి.ఎస్. రాజు, జుజ్జవరపు హరిబాబు తదితరులు ఉన్నారు.

## వి.డి.ఎ. పాయింట్స్ గెజిట్ విడుదల చేయకపోవడం కార్మికులకు నష్టదాయకం



**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ :** అక్టోబర్ నెల పూర్తయిన గాని నేటికీ వి.డి.ఎ పాయింట్స్ గెజిట్ కార్మికశాఖ విడుదల చేయకపోవడం కార్మికులకు నష్టదాయకమైన చర్య అని సిఐటియు రూరల్ కమిటీ విమర్శించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు వలన నిత్యావసర వస్తువులు ధరలుతో పాటు, పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు పెరిగిన నేపథ్యంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విడిఏ పాయింట్స్ పెరగవలసి ఉన్నది. సంవత్సరానికి రెండు పర్యాయాలు ఏప్రిల్, అక్టోబర్ నెలల్లో వినమయ ధరల సూచిక ఆధారంగా వేరియబుల్ డియర్నెస్ అలవెన్స్ (విడిఎ) పాయింట్స్‌ను విడుదల చేయవలసి ఉన్నప్పటికీ అక్టోబర్ నెల పూర్తయిన ప్రకటించకపోవడాన్ని సిఐటీయు ఖండిస్తుంది.నేటికీ విడిఎ గెజిట్ నోటిఫికేషన్ ప్రకటించకపోవడం కార్మికులకు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోతున్నారని, అది యాజమాన్యాలకు ప్రయోజనం చేకూర్చాడ´మేనని సిఐటియు కాకినాడ రూరల్ మండల కార్యదర్శి తొట్టిపూడి రాజా అన్నారు. తక్షణమే కార్మికశాఖ విడిఎ పాయింట్స్ విడుదల చేయాలని సిఐటియు రూరల్ కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు.

# 15న కాపు వన సమారాధన

**- కాపు నాయకులు మెట్ల రమణ బాబు**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** నవంబర్ 15న కాపు కార్తీక వన సమారాధన నిర్వహిస్తున్నట్లు కాపు నాయకులు మెట్ల రమణబాబు తెలిపారు. అమలాపురం కాపు కళ్యాణమండపంలో శుక్రవారం జరిగిన సన్నాహక సమావేశంలో పలువురు కాపు నేతలు పాల్గొని తమ అభిప్రాయాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాపు నాయకులు అల్లాడ సోంబాబు యాళ్ల దొరబాబు, నల్లా స్వామి, నల్లా విష్ణుమూర్తి, చిక్కాల గణేష్, గంధం పల్లంరాజు, కల్వకొలను తాతాజీ, బోనం సత్తిబాబు, మోకా వెంకట సుబ్బారావు తిక్కిరెడ్డి నేతాజీ, నల్ల బోర్రా చిట్టిబాబు, నల్లా పవన్, ఆశెట్టి ఆదిబాబు చింతలపూడి సత్తిబాబు ఏడిద శ్రీను, బండిగుప్తపు రంగా, కొమ్ముల సురేష్, చిక్కం కిట్టు నల్లా చిట్టిబాబు, నల్లా సుబ్బారావు గంధం శ్రీను పెద్దిరెడ్డి పుల్లయ్య నాయుడు,సుంకర సాయి ముద్రగడ త్రాసు, ఒంటెద్దు బాబు, సలది రమణ, బోనం అప్పారావు, గారపాటి మార్తాండ, తిక్కిరెడ్డి చంటి, గోకరకొండ బాల, సాధనాలు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలి

**- సిఐ గోపాల కృష్ణ**

**చింతూరు, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని చింతూరు సీఐ గోపాలకృష్ణ పేర్కొన్నారు. రాష్ట్రీయ ఎక్తా దివస్, సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా శుక్రవారం చింతూరులో 2కే రన్ నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థులచే మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ గురించి మాట్లాడుతూ దేశాన్ని ఏకంగా చేసిన లోహపురుషుడని ఆయన చేసిన కృషిని గుర్తు చేశారు. సామాజిక సామరస్యం, జాతీయ భద్రత కాపాడుకోవడంలో ఆయన చేసిన పాత్రను వివరించారు. యువత ఐక్యత, సమగ్రత ప్రజాసేవల ప్రేరణను పటేల్ జీవితం నుండి పొందాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా దేశ ఐక్యత గూర్చి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఎస్సై పి రమేష్, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్. పి.దివాకర్, ఏఎస్ఐ దొర, పోలీస్ స్టేషన్ సిబ్బంది, సీఆర్పీఎఫ్, ఏఎన్ఎస్ పార్టీ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి





చింతూరు, మేజర్‌న్యూస్ : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం మరియు జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.రత్న మాణిక్యం తెలియజేశారు. తొలుత సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంగ్లాండులో బారిష్టర్ పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగి వచ్చి దేశంలో జరుగుతున్న జాతీయ ఉద్యమానికి ఆకర్షితుడై బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా మహాత్మా గాంధీ నేతృత్వంలో బార్డోలిలో జరిగిన సత్యాగ్రహానికి నాయకత్వం వహించి విజయవంతం చేయడమే కాకుండా తాను దేశ ప్రజల దృష్టిని ఆకర్షించారనీ, దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను కూడా చేపట్టారన్నారు. భారతదేశంలోని మొదటి భారత ఉప ప్రధానమంత్రిగాను, హెూం శాఖ మంత్రిగా పనిచేశారన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యం.శేఖర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒక నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉండే దృఢ సంకల్పం కలిగిన వ్యక్తి అని, ఆయన 562 సంస్థాలను భారతదేశంలోకి ఐక్యం చేసి ఉక్కు మనిషిగా పేరుగాంచారన్నారు, గుజరాత్‌లో 182 మీటర్ల ఎత్తుగల విగ్రహం ఏర్పాటు చేశారన్నారు. చరిత్ర విభాగాధిపతి బి.శ్రీనివాసరావు మాట్లాడు తూ సర్దార్ వల్లభాయ్ పటేల్ రాజ్యాంగం రూపొందించడంలో భాధ్యత వహించారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.వెంకట్రావు, డా. వై.పద్మ, జి.హారతి, ఎస్.అప్పనమ్మ, డా.కె.శకుంతల, కె.శైలజ, ఎం.నాగ మోహన్ రావు, జి.సాయికుమార్, ఆర్.మౌనిక, పి.మోనిక, ఎన్.ఆనంద్, కె.లక్ష్మి ప్రసన్న కమారి,కీర్తి, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, పాల్గొన్నారు.

# ఆత్రేయపురంలో టీడీపీలో భారీ చేరికలు

- గబ్బర్ సింగ్ ఆధ్వర్యంలో 100 కుటుంబాలు టీడీపీలో చేరిక
- కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించిన ఎమ్మెల్యే బండారు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం ఆత్రేయపురంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని విడిచి వంద కుటుంబాలు శుక్రవారం టిడిపి పార్టీలో చేరారు. వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ )ఆధ్వర్యంలో నరసన్నపేటకు చెందిన 100 కుటుంబాలకు చెందిన 300 మంది గ్రామంలో కొంతమంది నాయకులు రజక పేటకు చెందిన కొంతమంది పార్టీలో చేరగా వారికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందరావు టిడిపి కండువాలను కప్పి పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు. ఆత్రేయపురం గ్రామంలో నరసన్నపేట వైయస్సార్ పార్టీకి, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి కంచుకోటగా ఉండేది. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై నరసన్నపేట చెందిన 100 కుటుంబాలవారు, రజక పేటకు చెందిన కొందరు నాయకులు పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపడంతో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు పేదల అభివృద్ధి ధ్యేయంగా పరిపాలన సాగిస్తుందని అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీని వృద్ధులు, వితంతు, వికలాంగుల పెన్షన్లు, అందించడంతో పాటు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, గ్రామాల్లో సిమెంట్ రోడ్లు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో అన్ని వర్గాల ప్రజల నుంచి కూటమి ప్రభుత్వ పాలనకు విశేష ఆదరణ మద్దతు లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ఆకుల రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షుడు కూసం పూడి రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# పుంత సర్వే పేరుతో కక్ష సాధింపులకు దిగుతున్న నాయకులు

- రోడ్డు విస్తరణకు సహకరిస్తున్న ప్రజలను పుంత సర్వే పేరుతో బెదిరింపులు





**పెరవలి, మేజర్ న్యూస్ :** పుంత సర్వే పేరుతో కొత్తపల్లి గ్రామానికి చెందిన నాయకులు అబ్బిశెట్టి సత్తిరాజు బండారు సత్యం లు కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని పెరవలి మండలం ఆర్యవైశ్య సేవా సంఘం మాజీ అధ్యక్షుడు గుడివాడ ప్రసాద్ ఆరోపించారు. అక్టోబర్ 31వ తేదీ శుక్రవారం మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ రోడ్డు విస్తరణకు సహకరిస్తున్న ప్రజలను పుంత సర్వే పేరుతో బెదిరింపులు చేస్తున్నారని రోడ్డు విస్తరణకు ఇక్కడ ప్రజలందరూ పూర్తిగా సహకరిస్తున్నారని రోడ్డు విస్తరణ కన్నా ఎక్కువ వైశాల్యంలో ప్రస్తుతం రోడ్డు ఉందని ఆయనా పుంత సర్వే పేరుతో బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పుడు ప్రతిపాదించిన సిమెంటు రోడ్డు పద్దెనిమిది అడుగులు అటు ఇటు మార్జిన్లు కలిపి 24 అడుగులు రోడ్డు వేస్తామని మంత్రి దుర్గేష్ ఈ రోడ్డుకు శంకుస్థాపన చేసినప్పుడు తమకు తెలియజేశారని ప్రస్తుతం అంతకన్నా ఎక్కువ వైశాల్యం ఉండేటట్టు తామే స్వచ్ఛందంగా తమ ఇల్ల వద్ద మెట్లు తొలగించుకుని ప్రభుత్వానికి సహకరించామని అయితే తాజాగా పెరవలి సెంటర్ నుండి కొత్తపల్లి సొసైటీ వరకు మాత్రమే పుంత సర్వే పేరుతో ఎర్రజెండాలు పాతటం ఎర్ర పెయింట్లు తో గోడలు ఇళ్లపై మార్కింగ్ వేస్తూ తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పెరవలి సెంటర్ నుండి కాపవరం వెళ్లే ఈ రహదారి మొత్తం పుంతసర్వే చేస్తే తమకు అభ్యంతరం లేదని అయితే కొత్తపల్లి సొసైటీ వరకు మాత్రమే చేసి తదుపరి కొత్తపల్లి గ్రామంలో ఈ సర్వే చేయడం లేదని ఆయన ఆరోపించారు. కొత్తపల్లి సర్పంచ్ ఇల్లే పుంత లో ఉందని అక్కడ ఏ చర్యలు తీసుకున్నారని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధికి తాము ఎప్పుడు సహకరిస్తామని అయితే కక్ష సాధింపు చర్యలకు పాల్పడద్దని విన్నపం చేస్తున్నారు. ఇప్పుడు ప్రతిపాదించిన రోడ్డుకు డ్రైన్స్ సౌకర్యం లేదు అంటున్నారని దయచేసి ఈ రోడ్డు వెంబడి డ్రైన్ సదుపాయం కల్పించవలసిందిగా ఆయన కోరారు.

ఈ పరిస్థితులన్నీ త్వరలో మంత్రి దుర్గేష్ కు ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ తెదేపా ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు కు ఇక్కడ స్థానికులతో కలిసి వెళ్లి విన్నవించుకుంటామని ఆయన అన్నారు. ఈ విషయంపై మేజర్ న్యూస్ పెరవలి ఎంపీడీవో కేయూఆర్ఎల్ వివరణ అడుగుజాము ఏ సర్వేలు చేయమనలేదని దీనిపై వివరాలు తెలుసుకుంటానని అన్నారు. పిఆర్ ఏఇ అగస్టీన్‌ను మేజర్ న్యూస్ వివరణ అడగగా సర్వే విషయం తమకు తెలియ దని సర్వే ఎందుకు చేస్తున్నారో అర్థం కావటం లేదని ఆయన అన్నారు.

# మండల సమస్యలు ఐటీడీ పీఓ దృష్టికి

- పరిష్కరిస్తానంటూ హామీ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ తన మిత్ర బృందంతో ఐటిడిఏ పిఓ శుభం నోఖ్వాల్‌ను శుక్రవారం చింతూరు ఐటిడిఎఓ కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి, దుశ్శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. శ్రీ సీతారామ చంద్ర స్వామివారి తీర్ద ప్రసాదాలను అందించడం జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలో గల మరమ్మత్తు గురైన గ్రామీణ రహదారులు, మంచి నీటి సమస్య, పూర్తికానీ అంగన్వాడీ కేంద్రాలు, విద్యుత్ సమస్య, విద్యా వ్యవస్థ గురించి, రాజు పేట గ్రామం నుంచి కన్నాయిగూడెం గ్రామం వరకు గుంతల మాయంగా మారిన జాతీయ రహదారి ఇలా పలు సమస్యలను ఐటీడిఏ పిఓ దృష్టికి తీసుకెళ్లారు. ఐటిడిఏ పిఓ వెంటనే స్పందించి ఈ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని, ఆయనకు మండల ప్రజల తరుపున, టీడీపీ పార్టీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరచడం జరిగింది అని మువ్వా శ్రీనివాస్ ఓ ప్రకటనలో అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసి గోడేటి రవి కుమార్, ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు పోసుపులేటి రాంబాబు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తులను ఎదుర్కొన్న మత్స్యకారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది

- ఎమ్మెల్యే వరుపుల



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రకృతి విపత్తులను ఎదుర్కొన్న మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా వెల్లడించారు. శుక్రవారం ఏలేశ్వరం స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో మత్స్య, రెవెన్యూ,పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా వారం రోజుల నుంచి చేపల వేటకు అంతరాయం ఏర్పడడంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని కూటమి ప్రభుత్వం గుర్తించి ఏలేరు రిజర్వాయర్‌లో వేటకు వెళ్తున్న మత్స్యకారులకు 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేయడం జరిగింది అన్నారు. అలాగే వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబాలకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసు, కౌన్సిలర్లు అలమండ చలమయ్య, బొద్దిరెడ్డి గోపాలకృష్ణ,మూది నారాయణస్వామి, టిడిపి మండల అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు, ఎండగుండి నాగబాబు,కోణాల వెంకటరమణ,రాయుడు చిన్న రాయుడు చిన్న, నాయకులు బుగతా శీను,కర్రోతి గాంధీ, తాసిల్దార్ కుసరాజు, మత్స్య శాఖ అధికారి రాజేంద్ర, ఎమ్మెస్ఓ రవి, తదితర నాయకులు, అధికారులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పారిశుద్య పనుల పరిశీలన



పెద్దాపురం,మేజర్‌న్యూస్ : పెద్దాపురం మండలం, దివిలి గ్రామంలో శుక్రవారం డిఎల్‌పిఓ ఎం.బాలామణి ప్రత్యేక పారిశుద్య పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పారిశుద్య పనుల నిర్వహణపై అలసత్వం వహించకూడదని, ప్రస్తుత పరిస్థితులలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువ ఉన్నందున గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని, ఆమె పంచాయతీ అధికారులకు సూచించారు. అనంతరం గ్రామంలోని తడిచెత్త, పొడిచెత్త సేకరణపై ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట పంచాయతీ సెక్రటరీ నక్కా సత్యనారాయణమూర్తి, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# మైనర్ బాలికపై పీఈటీ లైంగిక వేధింపులు

**- ఆలస్యంగా వెలుగు చూసిన వైనం**
**- బాలిక తల్లి ఫిర్యాదుపై పోక్సో కేసు నమోదు**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** మైనర్ బాలికలపై వరుసగా జరుగుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తునిలో జరిగిన ఘటన మరువకముందే, తాజాగా అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అలాంటి దారుణమే వెలుగు చూసింది. స్కూల్‌లో ప్రయివేటు పీఈటీగా పనిచేసిన క్రమంలో బాలికతో పరిచయం పెంచుకుని ఆపై మాయమాటలతో లొంగదీసుకుని పలుసార్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఆలస్యంగా ఈ దారుణం వెలుగులోకి రాగా తల్లి ఫిర్యాదుతో నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు చేశారు పోలీసులు. ఈ సంఘటనలకు సంబందించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఐ.పోలవరం మండలం, బాణాపురం గ్రామానికి చెందిన పదేళ్ల బాలిక స్థానిక హైస్కూల్‌లో ఆరోతరగతి చదువుతోంది. నిందితుడు రాయపురెడ్డి సత్యవెంకటకృష్ణ అలియాస్ బాబి ఇదే స్కూల్‌లో ప్రయివేటు పీఈటీగా పనిచేసేవాడు. బాలికలకు వాలీబాల్ నేర్పించే క్రమంలో స్కూల్ యాక్టివిటీస్‌లో కూడా తరచూ పాల్గొనేవాడని, ఈక్రమంలోనే బాలికతో పరిచయం పెంచుకున్న సత్యవెంకటకృష్ణ స్కూలుకు సమీపంలో ఉన్న ఒక భవనంలోకి బాలికను తీసుకెళ్లి అతను వికృత చేష్టలు చేశాడని, భవనం నుంచి బాలిక బయటకు రావడం గమనించిన ఆమె తల్లి నిలదీయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చిందని పోలీసులు తెలిపారు. తనపై పలుసార్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని బాలిక తెలిపిందని చెప్పారు. బాధిత బాలిక తల్లి మరియు బంధువులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు బాలిక తల్లి నుంచి ఫిర్యాదు స్వీకరించి, నిందితుడిపై పోక్సో చట్టం సెక్షన్ 6(ఎ), సెక్షన్ 725 కింద కేసు నమోదు చేశారు. అమలాపురం డీఎస్పీ టీఎస్‌కే ప్రసాద్ ఆధ్వర్యంలో ముమ్మిడివరం సీఐ మోహన్ రావు, ఐ.పోలవరం ఎస్సై రవీంద్రబాబు బాణాపురంలో బాధితురాలి నివాసం వద్ద విచారణ చేపట్టారు. డీఎస్పీ బృందం నిందితుడు లైంగిక వేధింపులకు పాల్పడిన ప్రదేశాలను కూడా పరిశీలించింది. అనంతరం డీఎస్పీ టీఎస్‌కే ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ, బాలిక చెప్పిన వివరాల ఆధారంగా రాయపురెడ్డి సత్య వెంకట కృష్ణ (బాబీ)పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితుడు జనసేన పార్టీ నాయకుడా లేక కార్యకర్తా అన్నది ఇంకా పూర్తిగా తెలియలేదని, అయితే అతను జనసేన పార్టీకి చెందిన వ్యక్తిగా గుర్తించామని డీఎస్పీ పేర్కొన్నారు. మరొక బాలికపై కూడా లైంగిక వేధింపులకు పాల్పడినట్లుగా తమ దృష్టికి వచ్చిందని, వారు కూడా ఫిర్యాదు చేస్తే తీసుకుంటామని తెలిపారు. కేసును మాఫీ చేసే విషయంలో మీపై ఒత్తిడి ఉందా అని మీడియా అడుగగా. మాపై ఎవరి ఒత్తిడీ లేదు, ఇటువంటి వాటిలో ముద్దాయిని వదిలిపెట్టమని ఎవరూ అడగరు. అని డీఎస్పీ స్పష్టం చేశారు. కేసు నమోదు అయినప్పటికీ, నిందితుడు బాబీ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, వీలైనంత త్వరలో అతడిని అదుపులోకి తీసుకుంటామని డీఎస్పీ టీఎస్‌కే ప్రసాద్ తెలిపారు.

# రన్ ఫర్ యూనిటీతో ఐఖ్యత స్ఫూర్తి చాటాలి





**- పాత్రికేయ సమావేశంలో ఎంపీ హరీష్ బాలయోగి**

**అమలాపురం, మేజర్ న్యూస్ :** పట్టణంలో జరిగే రన్ ఫర్ యూనిటీతో ఐఖ్యత స్ఫూర్తి చాటాలని ఎంపీ గంటి హరీష్ బాలయోగి పిలుపునిచ్చారు. అమలాపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లోశుక్రవారం ఆయన పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ఏక్తా దివస్‌లో భాగంగా అమలాపురంలో నవంబర్ 12వ తారీఖున ఉదయం తొమ్మిది గంటలకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఐఖ్యతతో దేశ, రాష్ట్ర అభివృద్ధికి సూచికలాంటిదన్నారు. ఈ కార్యక్రమం అమలాపురం పట్టణంలోని ఎస్‌కెబీఆర్ కాలేజీ నుండి గడియార స్తంభం వరకూ కొనసాగుతాదని చెప్పారు. రన్ ఫర్ యూనిటీ పోస్టర్ విడుదల చేసిన అనంతరం అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఐఖ్యతను చాటించాలని ఎంపీ హరీష్ కోరారు. ఈ కార్యక్రమంలో అడబాల సత్యనారాయణ, నల్లా పవన్ తదితరులు పాల్గొన్నారు.

# వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిట్ ర్యాలీ

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతిని పురస్కరించుకొని రాజవొమ్మంగి సర్కిల్ పరిధిలోని రాజవొమ్మంగిలో రన్ ఫర్ యూనిట్ ర్యాలీ పోలీసులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ రంపచోడవరం డిఎస్పి డి ఎస్ ప్రశాంత్, రాజమ్మంగి సి ఐ గౌరీ శంకర్ ల ఆదేశాల మేరకు ఎస్ ఎస్ శివకుమార్ నేతృత్వంలోశుక్రవారం స్థానికఅల్లూరి సెంటర్ నుండి బడదనాపల్లి సెంటర్ వరకు రన్ ఫర్ యూనిటీ ర్యాలీని నిర్వహించారు.అనంతరం అల్లూరి సెంటర్లో మానవ హారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత, స్వదేశీ సంస్థానాలను భారత దేశంలో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించిన, భారత ప్రథమ హెూంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి, భారతదేశ ఐక్యత, సమగ్రతలకు ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ, జాతీయ ఐక్యతా దినోత్సవం (నేషనల్ యూనిటీ డే)ను ప్రతి సంవత్సరం అక్టోబరు 31వ తేదీన జరుపుకోవాలని భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. సర్దార్ పటేల్ ఉక్కు మనిషి స్ఫూర్తి. ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశాలు... భారతదేశానికి స్వతంత్రం సిద్ధించి అతి తక్కువ కాలంలో ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో సమానముగా ఉండడానికి కారణం స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అలాగే భారతదేశంలో ఐపీఎస్ పదవులను రూపకల్పన చేసి ప్రజలకు దేశ సమగ్రత దేశంలోని వివిధ వర్గాల, ప్రాంతాల ప్రజల మధ్య జాతీయ సమైక్యత మరియు సమగ్రత యొక్క సందేశాన్ని వ్యాప్తి చేయడం చేసిన మహెూన్నతుడని ఎస్సై శివకుమార్ అన్నారు.

# 21వ కార్తీక కోటి దీపోత్సవంలో భాగంగా అలరించిన గీతా పారాయణం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** దీపాల సంబరం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 21వ కార్తీక కోటి దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 9-30 ని.ల నుండి మహిళా మండలి సభ్యులు వరలక్ష్మి,తోటకూర దేవి,వంగా శేషు,గోవింద కుమారి బృందం వారిచే శ్రీ కృష్ణ వాణి వాయిస్ ఆఫ్ కృష్ణ గీతా పారాయణం ఎంతో అలరించింది సుమారు 50 మంది మహిళలు సామూహిక పారాయణంతో వీనుల విందుగా సాగింది.

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 31-10-2025 నుండి 02-11-2025 వరకు ఉదయం నుండి రాత్రి వరకు వివిధ భజన సమాజాల ఆధ్వర్యంలో భజనలు నిర్వహించడం జరుగుతుందని 3-11-2025 కోటి దీపోత్సవం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు సినీ మ్యూజికల్ డాన్స్ ఫైర్ వర్క్ తోలుబొమ్మలాట తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

# ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శన

**- ఉత్సాహంగా వ్యాసరచన పోటీలు**



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెంలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ -2025 సందర్భంగా నిర్వహించిన "విజిలెన్స్: మనందరి సంయుక్త భాద్యత" అనే అంశంపై రామచంద్రాపురం ప్రేమానందం బుర్రకథ బృందగానంచే సూరంపాలెం గ్రామంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. నిజాయితీ, సమగ్రత, నైతికత మొదలగునవి ఎంత ముఖ్యమో, మహాభారతాన్ని ఉదాహరణగా తీసుకుని ప్రేమానందం బృందం అద్భుతంగా వర్ణిం చారు. అంతేకాక తల్లితండ్రుల గొప్పదనాన్ని ఎలా అర్థం చేసుకో వాలో, పిల్లల్ని పెంచేటప్పుడు వారికి విలువలు ఎలా నేర్పించాలి అన్నది బుర్రకథ రూపంలో వివరించడం చాలా బాగుంది. హరి కథలు, బుర్రకథలు లాంటివి కనుమరుగైపోతున్న ఈ రోజుల్లో పవర్ గ్రిడ్ అధికారులు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిం చడం, అది కూడా సమాజానికి ఉపయోగపడే అవినీతి వ్యతిరేక ప్రచారానికి వాడడం గొప్ప విషయం అని వచ్చినవారు పేర్కొన్నారు. ఇదే విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల్లో బాగంగా సూరంపాలెంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పవర్ గ్రిడ్ అధికారులు కోటేశ్వరరావు, శ్రీనివాస్, హెడ్ మాస్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

**- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో ముంత తుఫాన్‌కు దెబ్బతిన్న బాది తులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆయన ఆర్డీవో శ్రీకర్‌తో కలిసి శుక్రవారం ఆత్రేయపురంలో పునరావాస కేంద్రాలలో ఉన్న 96 మంది బాధితులకు మత్స్యకారులకు బియ్యం, రూ.3 వేలు తదితరివి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాను ముందస్తు సమాచారం ప్రజలకు అందించి అప్రమత్తం చేసిన ఘనత ఓటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రాణ నష్టం జరగకుండా చూడడం జరిగిందన్నారు. పంటలు దెబ్బతిన్న రైతులకు త్వరలో నష్టపరిహారం అందించడం జరుగుతుం దన్నారు. తుఫాను బాధితులను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వివిధ ప్రాంతాలలో పర్యటించి పరామర్శించడం జరిగిందన్నారు. తుఫాన్‌లో అన్ని విధాల సహకరించిన వివిధ శాఖల అధికారులకు ఈ సంద ర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, కూటమి నాయకులు ఆకుల రామకృష్ణ, తాసిల్దార్ టి.ఆర్. రాజేశ్వరరావు, ఎంపీడీవో బి.కే.ఎస్. ఎస్. వెంకట్ రామన్, మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణంరాజు, సర్పంచ్ గడ్డం సుధా, ఆర్ఐ భాను, వీఆర్వో పరంజ్యోతి తదితరులు ఉన్నారు.

# ఏలేరు కాలువను ఇరిగేషన్ ఎస్ఈ తనిఖీ



**సామర్లకోట, మేజర్‌న్యూస్ :** సామర్లకోట - పిఠాపురం రోడ్డులో ఏలేరు కాలువ పెద్దవంతులు వద్ద లాకులను, నీటి ఉధృతిని ఇరిగేషన్ ఎస్ ఈ గోపీనాథ్ శుక్రవారం పరిశీలించారు. ఏలేరు ప్రాజెక్టులో అధిక జలాలు రావడంతో మిగులు జలాలు 6000 క్యూసెక్కులు వరద నీటిని కిందకు వదలడం జరుగుతుందని అన్నారు. సాయంత్రానికి వరద ప్రవాహం తగ్గుముఖం పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మురళి కృష్ణా రెడ్డి ఏ లేరు ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సహకారంతో నిడదవోలు నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్లను తిరిగి బాగు చేస్తాం

**- మంత్రి కందుల దుర్గేష్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** భారీ వర్షాలు, మొంథా తుఫాన్ నేపథ్యంలో నిడదవోలు నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్లను ప్రభుత్వ సహకారంతో తిరిగి బాగు చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శుక్రవారం నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి కందుల దుర్గేష్ మొంథా తుఫాన్ ధాటికి దెబ్బతిన్న కానూరు-ఉసులుమర్రు రోడ్డును మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం పరిశీలించారు. రోడ్డు బాగా దెబ్బతిన్నదని,రూ.3కోట్లతో కానూరు-ఉసులుమర్రు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.ఇప్పటికే ఈ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించి అనుమతి పొందడంతో పాటు నిధులు మంజూరు చేయించినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇక్కడ రోడ్డు వేసిన ప్రతిసారి దెబ్బతింటున్న నేపథ్యంలో ఈ దఫా సిమెంట్ రోడ్డు వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విజ్ఞప్తి చేశామన్నారు.అందుకు ఆయన అంగీకరించారని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. వర్షాలుతగ్గిన నేపథ్యంలో మరో రెండురోజుల్లో పనులు మొదలు పెట్టాలనిఈ సందర్భంగా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.రూ.3.24 కోట్లతో చివటం, ఉంఢ్రాజవరం, తాడిపర్రు గ్రామాలను కలుపుతూ వడ్లూరు- తీపర్రు రోడ్డు మంజూరు చేయించిటన్లు మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఇప్పటికే సంబంధిత రోడ్డుకు శంకుస్థాపన చేశామని,పనులు ప్రారంభమై పురోగతిలో ఉన్నాయని తెలిపారు.కాల్దారి రోడ్డుకురూ.60లక్షలు మంజూరు చేయించామన్నారు. ఇప్పటికే ఇరువైపులా సిమెంట్‌తో కూడిన అప్రోచ్ రోడ్డు నిర్మాణాలు పూర్తయ్యాయి అని వివరించారు. రూ.4.20 కోట్లతో దమ్మెన్ను, మోర్త, ఉండ్రాజవరంలను కలుపుతూ కానూరు-లంకలకోడేరుకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఇప్పటికే ఈ రోడ్డుకు సంబంధించిన కాంట్రాక్టర్ల తుది ఎంపికపూర్తయిందన్నారు. త్వరలోనే పనులు మొదలుపెడతామన్నారు. ఇటీవల సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లతో చర్చించి రూ.8.30 కోట్లతో రోడ్లనిర్మాణాలకు అనుమతులు తీసుకొచ్చామని మంత్రి దుర్గేష్ అన్నారు. అందులో భాగంగా రూ.4.15 కోట్లతో ఖండవల్లి-ముక్కామల రోడ్డు, రూ.4.15 కోట్లతో దువ్వ- తీతలి, మునిపల్లి రోడ్డును నిర్మించనున్నామన్నారు.ఈక్రమంలో సూర్యారావుపాలెం, పసలపూడి గ్రామాలకు రోడ్డు వేయనున్నామన్నారు.టెండర్లు పిలిచాక పనులు ప్రారంభిస్తామన్నారు. ఇవి కాకుండా పంచాయతీ రాజ్ శాఖ తరపున ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో నియోజకవర్గంలో రూ.11 కోట్లతో గ్రామాల్లో అంతర్గత రోడ్లను బాగు చేయించామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఈ మధ్య కాలంలో మరిన్ని ప్రతిపాదనలు పంపించి మరో రూ.5 కోట్లను మంజూరు చేయించామన్నారు. ఎంపీ ల్యాడ్స్ నుండి కొన్ని నిధులు తీసుకొని రోడ్లను బాగు చేయడంతో పాటు పురందేశ్వరితో మాట్లాడి కమ్యూనిటీ హాళ్లను నిర్మిస్తున్నామన్నారు.ఇంకా కొన్ని గ్రామాల్లో రోడ్లను వేయడంతో పాటు డ్రైన్లు నిర్మించాల్సిన అవసరాన్ని మంత్రి దుర్గేష్ వివరించారు.

మరో నెల రోజుల్లో పుంత రోడ్లు, డ్రైన్లు బాగు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిచేసేందుకుఅవసరమైన నిధులు సమీకరిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రహదారుల అభివృద్ధిని పట్టించుకోని కారణంగా రోడ్లన్నీ పూర్తిగా నాశనమయ్యాయని మంత్రి దుర్గేష్ ఆగ్రహించారు. మరమ్మత్తులకు కూడా కనీసం తట్టెడు మట్టి కూడా వేయలేని దౌర్భాగ్యస్థితిని గడిచిన ఐదేళ్లలో చూశామన్నారు. ఈ పరిస్థితిని గమనించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం చేపట్టి తాత్కాలికంగా రోడ్ల మరమ్మతులు చేపట్టామన్నారు. తద్వారా ఆర్ అండ్ బీ, అంతర్గత రోడ్లు బాగుపడ్డాయన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని రోడ్ల నిర్మాణాలకు అనుమతులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

# తుఫాను బాధితులకు బియ్యం, నిత్యవసరాలు పంపిణీ



నిస్వార్థ సేవలకు సన్మానించిన అభిమానులు



**- తుఫాను బాధితులను కూటమి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది**
**- ఆర్డిఓ అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం**

**రామచంద్రపురం/ కె.గంగవరం, మేజర్ న్యూస్ :** ప్రకృతి విపత్తు సమయాలలో బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రామచంద్రపురం ఆర్డీవో అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలు పేర్కొన్నారు. మొంథా తుఫాన్ పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న బాధితులకు ఆర్డీవో అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం లు శుక్రవారం బియ్యం, నిత్యాసర వస్తువులు పంపిణీ చేశారు. రామచంద్రపురం మండలం నరసరావుపేట, కె గంగవరం మండలంలోని దంగేరు, కోటిపల్లి గ్రామాల్లోని తుఫాను బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. బాధితులకు 25 కేజీల బియ్యం, మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీలు చొప్పున, అలాగే కేజీ కందిపప్పు, లీటర్ పామాయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ బంగాళాదుంపలు, కేజీ పంచదార తదితర నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో అఖిల మాట్లాడుతూ తుఫాను పునరావాస శిబిరాల్లో ఆశ్రయం పొందిన కుటుంబాలకు కూటమి ప్రభుత్వం బియ్యం,నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని ఆదేశించింది అన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ తుఫాను వల్ల ఉపాధి కోల్పోయి పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారిని ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథంతో ఆలోచించి పేదలు ఇబ్బందులు పడకుండా బియ్యం, నిత్యవసరాలు పంపిణీకు ఆదేశించారన్నారు. సీఎం చంద్రబాబు అప్రమత్తత, అనుభవంతో తుఫాను వల్ల ఆస్తి, ప్రాణనాష్టం జరగకుండా కాపాడారని ప్రశంసించారు. అలాగే నియోజవర్గంలో తుఫాను కారణంగా నష్టపోయిన అన్నదాతలను ఆదుకునేందుకు మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి చేస్తున్నారని, పంట నష్టం వివరాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారన్నారు. తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, రామచంద్రపురం తాసిల్దార్ మృత్యుంజయరావు, గంగవరం తాసిల్దార్ శ్రీరామ్, ఎమ్మెస్ ఓ సోనీ ప్రియదర్శిని, రామచంద్రపురం రూరల్ టిడిపి మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, కే.గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, స్వచ్ఛభారత్ డైరెక్టర్ సలాది రమేష్, కవల నానాజీ, కర్రి చిట్టిబాబు, కంచుమర్తి బాబురావు, ఆయా గ్రామాల సర్పంచులు, రేవు శ్రీను, పలువురు కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని కుటుంబ సమేతంగా దర్శించుకున్న గరికపాటి నరసింహారావు





**శంఖవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దర్శనార్థం శుక్రవారం గరికపాటి నరసింహారావు కుటుంబ సమేతంగా శ్రీ స్వామివారి సన్నిధికి విచ్చేశారు. ముందుగా దేవస్థానం కార్య నిర్వహణ అధికారి, ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు శ్రీ స్వామివారి చిత్రపటం ప్రసాదం అందజేశారు.

## ఇళ్ళు, పంట నష్టాలు నివేదిక సమర్పించాలి

**- ఐటీడీఏ పివో స్మరణ్ రాజ్**





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** మొంథా తుపాను వలన ఏజెన్సీ ప్రాంతంలో దెబ్బతిన్న ఇండ్లు, పంట నష్టాలు సర్వే చేసి నివేదిక సమర్పించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రంపచోడవరం మండలం గోపవరం, అదేవిధంగా దేవీపట్నం మండలం ఫజ్జులాబాద్, ఇందుకూరుపేట గ్రామాలలో తుపాను వలన దెబ్బతిన్న ఇండ్లను అదేవిధంగా పంటలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో తుపాను వలన దెబ్బతిన్న ఇండ్లను, వివిధ రకాలైన పంటలు దెబ్బతిన్న వాటిని సర్వే చేసి నివేదికలు సమర్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. తుఫాను హెచ్చరికలతో ఎక్కడికక్కడ ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రాజెక్టు అధికారి వెంట తహసిల్దార్లు పి.బాలాజీ, కె.సత్యనారాయణ, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్మోహన్రావు, ఎంపీడీవో సాల్మన్ రాజ్, మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ నిర్వహణ, త్రాగునీరు సరఫరాపై ప్రత్యేక చర్యలు- డిడిఓ శ్యామల



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** తుఫాన్ అనంతరం పంచాయతీలలో ప్రత్యేక శానిటేషన్, త్రాగునీరు సరఫరాపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధించుకోవచ్చునని పెద్దాపురం డిడిఓ ఎం.శ్యామల అన్నారు. శుక్రవారం పెద్దాపురం మండలంలోని దివిలి, వడ్లమూరు గ్రామాలలో పారిశుద్య నిర్వహణ పనులను ఆమె పరిశీలించారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో పారిశుద్యం నిర్వహణలో అలసత్వం వహించకుండా నిర్వహణ పంచాయతీ అధికారులపై ఉందని, కావున ఎప్పటికప్పుడు శానిటేషన్, త్రాగునీరుపై ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆమె సూచించారు. అలాగే ప్రజలకు అవగాహన కల్పించి, పరిశుభ్రతపై చైతన్యం కల్పించాలని ఆమె సూచించారు. దీనిలో భాగంగా తడిచెత్త, పొడిచెత్త సేకరణ వివరాలను ప్రజల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట పంచాయతీ సెక్రటరీలు నక్కా సత్యనారాయణమూర్తి, కళావతి, పంచాయతీ సిబ్బంది, ఉన్నారు.